A.P.P.M. Orders 470, 500

# FIRST INFORMATION REPORT
**(Under Section 154 & 157 Cr.P.C.)**

| 1.District | Police Station | Year | FIR No | Date |
|---|---|---|---|---|
| Prakasam | ACB, Ongole | 2021 | 07/RCT-OGL/2021 | 17.07.2021 07.30 hrs |

2.(i) Act : **7 (a) of the Prevention of Corruption (Amendment) Act, 2018**

(ii) Act: NIL Sections: -- NIL

(iii) Act: NIL Sections: -- NIL

(IV) Other Acts & Sections: NIL

3. (a) Occurrence of offence: Day ----- Date **Prior to 15.07.2021** Date ----

Time Period: NI Time from: -- Time to : --

(b) Information received at the Police Station: **Date: 15.07.2021 17.00 hrs** **Time: 17.07.2021 07.30 hrs**

(c) General Diary Reference: Entry No. (s) --- Time: --

4. Type of information: **Telugu Typed report**

5. Place of occurrence: **(a)** Direction and Distance from the Office. **EAST : 1.2 KMs** Beat No.........

(b) Address : **O/o Assistant Food Controller, Ongole, Prakasam District.**

(c) If outside the limits of this Police Station, then the name of concerned Police Station : ---

District : --

6. Complainant / Informant : **Mattipati Basha**

(b) Husband's Name : **S/o Chinna Mastan**

© Date / Year of Birth: **26 years** (d) Nationality : Indian

(e) Passport No: -- Date of Issue: -- Place of Issue: --

(f) Occupation:

(g) Address: **Uppucheruvu Colony, Kandukur Town, Prakasam district.**

**7.** Details of known / suspected / unknown accused with full particulars. (Attach separate sheet if necessary):

**Sri Nagesweraiah, Assistant Food Controller, Ongole, Prakasam district and Sri Ramarao, Attender, O/o Assistant Food Controller, Ongole, Prakasam District.**

Physical features, deformities and other details of the suspect:

| Sex | Date/Year of Birth | Build | Height in Cms. | Complexion | Identification Marks(s) |
|---|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. | 6. |
| Male | - | - | - | - | - |

| Deformities / Peculiarities | Teeth | Hair | Eyes | Habits (s) | Dress Habits |
|---|---|---|---|---|---|
| 7. | 8. | 9. | 10. | 11. | 12. |
| - | - | - | - | - | - |

| Languages Dialect | PLACE OF | | | | |
|---|---|---|---|---|---|
| | Burn Mark | Leucoderma | Mole | Scar | Tattoo |
| 13. | 14. | 15. | 16. | 17. | 18. |
| - | - | - | - | - | - |

These fields will be entered only if complainant/informant gives any one or more particulars about the suspect. This will be only for the purpose of preliminary retrieval to assist I.O.

A date base created will subsequently link one suspect in several cases, if any

A comprehensive and complete data on all fields will again be prepared when any accused is arrested irrespective of previous suspicion.

8. Reasons for delay in reporting by the Complainant / Informant **-No delay-**

9. Particulars of properties stolen/involved (Attach separate sheet, if necessary): **-NA-**

10. Total value of properties stolen involved : **Demanded bribe amount of Rs.2,000/-**

11. Inquest Report/U.D. Case No., if any: **-NA-**

12. Contents of the complaint / Statement of the complainant or informant (Attach separate Sheets, if required):

**That the Accused officers Sri Nageswaraiah, Assistant Food Controller, Ongole, Prakasam district and Sri Ramarao, Attender, O/o Assistant Food Controller, Ongole Prakasam District had initially demanded Rs.4,500/- including Challan charges and bribe, later it was reduced to Rs 4,000/- altogether on the request of complainant. Further received an amount of Rs.2,000/- towards Challan charges. Finally, further demanded the bribe amount of Rs.2,000/ as a motive from the complainant for issuing the Kirana Shop Food License.**

**Separate sheet is herewith enclosed-**

13. Action Taken: Since the above report reveals commission offence (s) U/s. as mentioned at item No.2. Registered the case and took up investigation / direct

__________NIL_______Rank__________NIL_____to take up the investigation.

Refused investigation/transferred to Police Station __NIL__on the point of jurisdiction

F.I.R. read over to the Complainant / Informant, admitted to be correctly recorded and copy given to the Complainant / Informant free of cost.

M. Balaji 17/07/2021

14. Signature / Thumb impression of the Complainant / Informant

Signature of the Officer-in-charge Police Station
Name: **M.Surya Narayana Reddy,**
Rank: **Dy.Supdt. of Police,**
**Anti-Corruption Bureau,**
**Prakasam Dist., Ongole,**

Sd/- DSP ACB 17/7/2021

15. Date & Time of dispatch to the court on **17.07.2021 at 08.00 hrs**

I registered the above report as a case in **Cr.No.07/RCT-OGL/2021** U/s 7 (a) of the Prevention of Corruption (Amendment) Act, 2018 of ACB, Prakasam district, Ongole on **17.07.2021 at 07.30 hrs.**

**Original FIR along with complainant's original report submitted to the Hon'ble Spl. Judge for SPE & ACB cases, Nellore along with one SONY DVD-R 120 min/4.7 GB containing the two audiographs i.e., the face to face conversation that took place between Attender Ramarao and the complainant on 12.07.2021, Assistant Food Controller Nageswaraiah and the complainant on 14.07.2021 respectively. Copy of FIR Submitted to the DG, ACB, AP, Vijayawada for favour of information and copy of FIR for office file.**

Sd/- DSP ACB Ongole 17/7/2021

**Dy.Supdt. of Police,**
**Anti-Corruption Bureau,**
**Prakasam Dist., Ongole,**

మహారాజశ్రీ ప్రకాశం జిల్లా ACB DSP గారికి ప్రకాశం జిల్లా, కందుకూరు పట్టణములోని ఉప్పుచెరువు ప్రాంత నివాసి అయిన మట్టిపాటి బాషా తండ్రి చిన్న మస్తాన్ ,26 సం!!ఇచ్చిన రిపోర్టు.

అయ్యా!

నేను ప్రకాశం జిల్లా కందుకూరు పట్టణములోని ఉప్పుచెరువు ప్రాంతము నందు నివసిస్తున్నాను. నేను B.Tech వరకు చదువు కున్నాను. ఆ తరువాత నేను కొన్ని ప్రయివేటు ఉద్యోగాలు చేసి, కరోనా ప్రభావం వలన గత 2 సంవత్సరాల నుండి ఇంటి దగ్గరే వుంటున్నాను . మా అమ్మ గారైన మస్తాన్ బి మా ఇంటిలోనే 2010 వ సంవత్సరం నుండి కిరాణా షాపు నడుపుతున్నారు. కిరాణా షాపు నడిపే వారికి కేంద్ర ప్రభుత్వం వారు ప్రధానమంత్రి ముద్రా లోన్ యోజన కింద పేదవారికి లోన్ మంజూరు చేస్తారని తెలిసి మా అమ్మగారు లోన్ కోసం దరఖాస్తు చేయగా సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కందుకూరు వారు మా అమ్మగారికి 50 వేల రూపాయల లోన్ మంజూరు చేసినారు. సదరు తీసుకున్న లోనుకు మా అమ్మగారు వాయిదాల పద్ధతిలో బ్యాంకు వారికి తిరిగి చెల్లిస్తున్నారు. సుమారు 2 నెలల క్రితం నేను వాయిదా సొమ్మును చెల్లించడానికి బ్యాంకుకు వెళ్ళి బ్యాంకు లోని ఫీల్డ్ ఆఫీసర్ గారిని మాకు మరలా లోన్ మంజూరు చేయమని అడుగగా అంతట అతను నాతో "మీరు తీసుకున్న లోన్ మొత్తం తిరిగి చెల్లించిన తరువాత, ఒకవేళ మీ షాపుకు లైసెన్సు ఉన్నట్లయితే మీకు ప్రభుత్వం వారు మీ అర్హతను బట్టి 2 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు లోన్ మంజూరు చేస్తారు" అని తెలిపినాడు అంతట నేను మా లోన్ వాయిదా డబ్బులు కట్టేసి ఇంటికి వచ్చేసినాను. తర్వాత కొన్ని రోజులకు నేను, కందుకూరు లో మేము సరుకులు తెచ్చుకునే హోల్ సేల్ కిరాణా షాపు యజమాని అయిన సుబ్బారావు అనే వ్యక్తిని షాప్ లైసెన్సు మంజూరు విధానం గురించి అడుగగా అతను ఒంగోలు లోని రాంనగర్ 5 వ లైను అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆఫీసు కు వెళ్లి దరఖాస్తును పూర్తి చేసి 2 వేల రూపాయల ఫీజు చెల్లించినట్లయితే మీకు షాపు లైసెన్సు మంజూరు చేస్తారు అని తెలిపినాడు. అంతట నేను తేది 12.07.2021 న 2 వేల రూపాయలు తీసుకొని నా పేరు మీద కిరాణా షాప్ లైసెన్సు కోసం దరఖాస్తు చేయు నిమిత్తం ఒంగోలు లోని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆఫీస్ కు వెళ్లి అక్కడ వున్న ఒక వ్యక్తిని కలిసి షాప్ లైసెన్స్ మంజూరు విధానం గురించి అడుగగా అంతటా అతను నా పేరు రామారావు అని ఈ ఆఫీస్ లో అటెండర్ గా పనిచేస్తున్నాను అని చెప్పి 'షాప్ లైసెన్స్ మంజూరుకు రూ.4,500 /- అవుతుందని తెలిపినాడు. అదేంటి సార్ 2 వేల

రూపాయలే కదా అని అడుగగా , అంతటా రామారావు '2 వేల రూపాయలు చలాన కోసం , ఆ మిగతా రూ.2,500/- లు సార్ కి అని తెలిపినాడు. అంతటా నేను రూ.4,500/- లు ఏంటి సార్ అని అడుగగా రూ.500/- లు నాకు, రూ.2000/- లు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నాగేశ్వరయ్య సార్ కు అని తెలిపి, మొత్తం గా రూ.4,500/- లు నాకు ఇచ్చినట్లయితే మొత్తం పని నేనే చేపిస్తాను అని తెలిపి, నన్ను రూ.2,500/- లు లంచం డిమాండ్ చేసినాడు . అంతటా నేను దరఖాస్తు ఫారం నింపి దరఖాస్తు ఫారం తో పాటు నాతొ తీసుకొని వెళ్ళిన 2 వేల రూపాయలు చలానా నిమిత్తం రామారావు గారికి ఇచ్చి, షాప్ లైసెన్సు మంజూరు చేయించమని అడిగినాను. అంతటా రామారావు దరఖాస్తు ఫారం మరియు 2 వేల రూపాయలు కంప్యూటర్ ఆపరేటర్ అశోక్ కు ఇచ్చినాడు. ఈ సంధర్భంగా నాకు మరియు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆఫీస్ అటెండర్ అయిన రామారావు గారికి మధ్య జరిగిన కొంత ముఖాముఖీ సంభాషణను నేను నా ఫోన్ లోని వాయిస్ రికార్డింగ్ ఆప్షన్ ద్వారా రికార్డు చేసినాను. అంతట నాకు లంచం డబ్బులు ఇవ్వటం ఇష్టం లేనందున నేను ఈ విషయాన్నీ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అయిన నాగేశ్వరయ్య గారికి తెలియజేయటానికి ఆయన ఆఫీస్ రూమ్ వద్దకు వెళ్ళగా ఆయన బయటకు వెళ్లినారని తెలిసి, మరలా తిరిగి 14.07.2021 తేదిన అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అయిన నాగేశ్వరయ్య గారిని కలిసి అటెండర్ రామారావు రూ.2,500/- లంచం అడిగిన విషయం తెలియచేసి , నేను పూర్ ఫ్యామిలీ సార్,అంత డబ్బులు ఇచ్చుకోలేను అమౌంట్ కొంచెం తగ్గించమని అడుగగా నాగేశ్వరయ్య గారు నాతో 'ఎవరికీ తగ్గించటం లేదు , నీకు తగ్గిస్తే ఎట్లా , నీకు తగ్గిస్తే అందరూ తగ్గించమంటారు' అనగా, నేను 'కొంచం తగ్గించమని బ్రతిమలాడగా', అంతటా అతను రూ 500/-లు తగ్గించుకుని 2 వేల రూపాయలు లంచం తీసుకుని రమ్మన్నాడు. ఈ సంధర్భంగా నాకు మరియు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నాగేశ్వరయ్య గారికి మధ్య జరిగిన ముఖాముఖీ సంభాషణను నేను నా ఫోన్ లోని వాయిస్ రికార్డింగ్ ఆప్షన్ ద్వారా రికార్డు చేసినాను. తేది 12.07.2021 న నాకు మరియు అటెండర్ రామారావు గారితో జరిగిన కొంత ముఖాముఖీ సంభాషణను, అలాగే 14.07.2021 తేదిన నాకు మరియు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ అయిన నాగేశ్వరయ్య గారితో జరిగిన ముఖాముఖీ సంభాషణను నేను DVD లోకి కాపీ చేసినాను.

కిరాణా షాప్ లైసెన్స్ దరఖాస్తు నిమిత్తం వెళ్ళిన నన్ను అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నాగేశ్వరయ్య మరియు అటెండర్ రామారావు లు లంచం డిమాండ్ చేసినందున, నాకు వారు డిమాండ్ చేసిన లంచం డబ్బులు ఇవ్వటం ఇష్టం లేనందున వారిద్దరి పైన తగిన చర్య తీసుకొనవలసినదిగా రిపోర్టు ఇస్తూ, రిపోర్టుతో పాటుగా నాకు మరియు అటెండర్ రామారావు గారికి మధ్య తేది.12.07.2021 న జరిగిన కొంత ముఖాముఖీ సంభాషణ మరియు తేది. 14.07.2021 న నాకు మరియు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నాగేశ్వరయ్య గారికి మధ్య జరిగిన

ముఖాముఖీ సంభాషణ ఆడియో ఉన్న DVD ను ఇందు వెంట జత పరుస్తూ వారిద్దరి పైన తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు

M. Bes[illegible]
15/07/2021

15-7-2021
17.00 hours

Received report from the complainant,

Sd/ [signature] Dsp ACB
15/7/2021.

15-07-2021
17.30 hours.

Endorsed the report to Sri. Ch. Seshu. ICP-II. ACB. ongole with instructions to cause enquiry about the genuiness of the complainant and the suspected officers, and the complaint report.

Sd/ [signature] Dsp
15/7/2021

15-07-2021
17.35 hrs

Sir, Received report with instructions. [signature] 15/07/2021
ICP-2, ACB, Ongole

17-07-2021
07.15 hrs

Sir,
I have conducted confidential Enquiry and found that there are no ill feelings of previous enmity between the complainant and the SOs. The contents of the report are true and genuine. The S.Os are carrying bad reputation in the public.

[signature] 17/7/2021
ICP-2, ACB. Ongole

17-7-2021
09.30 hrs

Received the report from Ch. Seshu ICP-II ACB ongole. and registered the same as a case in CR NO. 07/RCT-OGL/2021 U/s. 7(a) of PC (Amendment) Act 2018 of ACB Prakasam Dist.

Sd/ [signature] Dsp ACB
17/7/2021
ongole.

Seen
1) [signature]
Lecturer DIET 17/7/21
2) [signature]
SGT 17/7/2021.